## మంత్రి నిరంజన్‌రెడ్డి గెలుపునకు ముమ్మర ప్రచారం



అప్పాయిపల్లిలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

పెబ్బేరు, అక్టోబర్ 27: పెబ్బేరు మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం రాత్రీ పగలు తేడా లేకుండా కొనసాగుతోంది. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయన నియోజకవర్గానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం ఒక పర్యాయం సాయంత్రం నుంచి రాత్రి దాకా మరో పర్యాయం ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రతి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఆయన గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

## వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత



తులసిరెడ్డి వద్ద లభించిన డబ్బులు సీజ్ చేస్తున్న పోలీసులు

గోపాల్‌పేట, అక్టోబర్ 27: వాహనాల తనిఖీలో పోలీసులు డబ్బులు పట్టుకొని సీజ్ చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు..అనంతపురం జిల్లాకు చెందిన తులసిరెడ్డి స్ప్రింక్లర్ పైపులు విక్రయించి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి నుండి కారులో అనంతపురం వెళుతుండగా మండలంలోని బుద్దారం గండి వద్ద పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా రూ. 1 లక్షలు లభించాయని వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## మద్యం పట్టివేత: కేసు నమోదు



గోపాల్ పేటలో స్వాధీనం చేసుకున్న మద్యంతో పోలీసులు

గోపాల్‌పేట, అక్టోబర్ 27: కిరాణాషాప్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు.. శుక్రవారం మండల కేంద్రంలో పోలీసులు సోదాలు నిర్వహించగా చెంద్రాయినిగడ్డ కాలనీలో నాగమ్మ కిరాణం షాపులో 19 క్వాటర్ సీసాలు దొరికాయని, కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## విద్యార్థులను పాఠశాలకు పంపాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 27 : విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని డీఈవో నరహరి శుక్రవారం ప్రకటనలె సూచించారు. ఈ నెల 13 నుంచి 25వరకు దసరా సెలవులు ముగిశాయని తిరిగి 26 నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయని రెండు రోజులుగా విద్యార్థుల యొక్క హాజరు శాతం తక్కువగా ఉండడంతో విద్యార్థుల యొక్క భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థుల సామార్థ్యాలను పెంపొందించేందుకు సహకరించాలన్నారు. విద్యార్థులకు ఉదయం వేళలో పాఠశాలలో అల్పాహారం ఏర్పాటు చేశామని, విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బియ్యం ఇవ్వని మిల్లర్ల పై చర్యలు

◆ కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



విద్యార్థులకు నోట్‌బుక్కులు అందజేస్తున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, అక్టోబర్ 27: రైస్‌మిల్ ద్వారా ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన బియాన్ని ఒక్క క్వింటాలు సైతం ఇవ్వని రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకొంటామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ తిరుపతిరావుతో కలిసి మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 158 రైస్ మిల్లులు ఉండగా, 2022-23 సంవత్సరంలో 171682 మెట్రిక్ టన్నుల బి య్యం ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటి వరకు కేవలం 20 శాతం అంటే 34988 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్ర మే ఎఫ్‌సిఐకి ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో సమీక్ష నిర్వహిస్తూ ఇచ్చి లక్ష్యాన్ని నెల లోపల పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 56 మిల్లులు వాళ్లకు కేటాయించిన లక్ష్యంలో ఒక్క క్వింటాలు సైతం ఇవ్వలేదని ప్రశ్నించారు. రాబోయే 10 రోజుల్లో ఒక్కో రైస్ మిల్లు నుండి రోజుకు 6 ఎ.సి.కేలు ఎఫ్‌సిఐకి అప్పగించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయిలో మిల్లులు ఆడిస్తే రా రైస్ రోజుకు 2283 మెట్రిక్ టన్నులు ,580 మెట్రిక్ టన్నులు బాయిల్డ్ రైస్ ఇచ్చే సామర్థ్యం ఉందని తెలియజేశారు. అలాంటప్పుడు మిల్లింగ్ చేయడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. స్పందించిన మిల్లర్ల అసోసియేషన్ నాయకులు ముందు గా 3 ఎ సి కేలు సివిల్ సప్లయి కు అందించే వి ధంగా అనుమతించాలని కోరారు. అదేవిధంగా గోదాము ల్లో సరైన ఖాళీ స్థలం లేకపోవడం సైతం ఆలస్యానికి కారణంగా చెప్పారు. గోదాముల విషయంలో సమస్య పరిష్కారించడం జరిగిందని ఇచ్చిన లక్ష్యాన్ని గడువులోగా పూ ర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యం మిల్లుల పై చర్యలు తప్పవని హెచ్చారించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయి కోండల్ రావు, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

**బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు**

బడీడు పిల్లలు బడిలో చదువుకోవాలని బయట పనులు చేయిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ పోలింగ్ కేంద్రాల పరిశీలినకు వెళ్తుండగా బుద్ధారం, పొల్కెపహాడ్ మార్గమధ్యలో ఇద్దరు బడీడు పిల్లలు పత్తి చేలల్లో పనిచేస్తుండం కలెక్టర్ దృష్టిలో పడింది. వెంటనే కారు ఆపి పిల్లలు వారి తల్లిదండ్రులను పిలిపించి పాఠశాలకు వెళ్లకుండా ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. నిన్ననే పాఠశాలలు తెరిచారని పొలంలో కాస్త అత్యవసర పని ఉంటే పిలిపించుకున్నమని పిల్లల తల్లిదండ్రులు స మాధానం చెప్పారు. స్పందించిన కలెక్టర్ ఎలాంటి పని ఉన్న పాఠశాలలకు వెళ్లకుండా పిల్లలు బయట ఉండటం మంచిదికాద ని,ఇలాంటిదే పురరావృతం అయితే చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. వి ద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసి క్రమం తప్పకుండా రేపటి నుంచి పాఠశాలకు వెళ్లాలని సూచించారు.

## ఖిల్లాలో వాల్మీకి ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనానికి ర్యాలీగా వెళ్తున్న వాల్మీకి సంఘం నాయకులు

ఖిల్లాఘణపురం , అక్టోబర్ 27ః మండల కేంద్రంలో వాల్మీకి కుల ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి వాల్మీకి బోయలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండల కేంద్రానికి చేరుకున్న వాల్మీకులు ర్యాలీగా సమ్మేళనానికి వెళ్లారు. ఈ సమ్మేళనంలో వాల్మీకిల సమస్యలు, ఎస్టీ జాబితాలో వాల్మీకిలను చేర్చేందుకు ప్రభుత్వా లపై ఒత్తిడి తదితర సమస్యలను చర్చించినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. సమస్యల సాధనకు వాల్మీకులు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆ సంఘం నాయకులు పిలుపుని చ్చారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షుడు కె.ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బి.నాగరాజు, ప్లానింగ్ కమిటీ చైర్మన్ సీహెచ్ జగన్, యూత్ అధ్యక్షుడు కురుమూర్తి, రంజిత్ కుమార్, శ్రీకాంత్, సంతోష్, వెంకట య్య, అంజి, రాజు, పరశురాం ఉన్నారు.



సమ్మేళనంలో అభివాదం చేస్తున్న నాయకులు

## బెల్ట్ షాపుల్లో విస్తృత తనిఖీలు

వనపర్తి రూరల్ అక్టోబర్ 27: మండలంలోని పలుచోట్ల రూరల్ పోలీసులు బెల్ట్ షాపుల్లో శుక్రవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న దుకాణాలపై దాడులు చేశారు. రూరల్ ఎస్సై నాగన్న వివరాల ప్రకారం.. మండలంలోని కడుకుంట్లకు చెందిన నీలకంఠ రెడ్డి ఇంట్లో 4.95లీటర్లు మద్యం పట్టుకున్నామని, అలాగే బెల్ట్ షాపు యాజమానిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు చేశామన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే బీరం సతీమణి బీరం విజయమ్మ

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీరం సమక్షంలో పార్టీలో చేరిన జూపల్లి బంధువు

కొల్లాపూర్, అక్టోబర్ 27 : రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించి మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. మాజీ మంత్రి జూపల్లి సమీప బంధువు పట్టణానికి చెందిన జూపల్లి కుమార్‌రావు శుక్రవారం ఎమ్మెల్యే బీరం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు బీరం గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జూపల్లి కుమార్‌రావు మాట్లాడుతూ మాజీ మంత్రి జూపల్లి హయాంలో 19 ఏండ్లుగా కొల్లాపూర్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఎమ్మెల్యే బీరం గెలిచిన ఐదేండ్లలోనే కొల్లాపూర్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారని, అందుకు మెచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ప్రకాశ్‌రావు తదితరులున్నారు.

**ఎమ్మెల్యే సతీమణి బీరం విజయమ్మ సమక్షంలో**

కొల్లాపూర్/పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 27 : నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డికే సాధ్యమని, అందుకే కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పట్టణంలోని 12వ వార్డుకు చెందిన యువకులు ప్రకటించారు. శుక్రవారం కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే బీరం సతీమణి బీరం విజయమ్మ సమక్షంలో 12వ వార్డు కౌన్సిలర్ హైమావతి ఎల్లగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఆమె గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించింది. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో విజయ్‌గౌడ్, అర్జున్‌గౌడ్, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజుగౌడ్, గౌరంరాజుగౌడ్ తదితరులు ఉన్నారు. పెద్దకొత్తపల్లి మండలంలోని యాపట్లకు చెందిన పలువురు ఎమ్మెల్యే బీరం సమక్షంలో గులాబీ గూటికి చేరగా ఆయన వారిని సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజయ్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.